teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 211 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 29 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు సిద్ధమైన విద్యా కమిషన్

### విద్యా సంస్థల సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యం

### విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి

హైదరాబాద్, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు సిద్ధమైంది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకోడానికి ఈ పర్యటనలు చేపడుతున్నట్టు విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. గురువారం

మిగతా 2 లో




# మరో నెలన్నర రోజుల్లో స్థానిక సంస్థల సమరం

### పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ప్రభుత్వం కసరత్తు

### మూడు ఫేజ్‌లలో ఎన్నికలు నిర్వహిస్తాం : రాష్ట్ర ఎన్నికల సంఘం

మరో నెలన్నర రోజుల్లో స్థానిక సంస్థల సమరంతో తెలంగాణ వేడెక్కే అవకాశం కనిపిస్తోంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తులు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతతో పాటు రిజర్వేషన్లలో మార్పులు చేర్పులపై వేగం పెంచినట్లు సమాచారం.

- తెలంగాణ బ్యూరో, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్)

02






### జిల్లా కలెక్టర్ కు కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

ఐఏఎస్ అధికారుల సంఘం డిమాండ్

కేటీఆర్ వ్యాఖ్యలపై ఐఏఎస్ సంఘం సభ్యులు లేఖ విడుదల

02



### జనవరి నుంచి ప్రారంభంకానున్న మెట్రో ప్రాజెక్టు రెండో దశ

హైదరాబాద్, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): 2017లో ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను ప్రారంభించినప్పటి నుంచి గడిచిన 7 ఏళ్లలో 63 కోట్ల 40 లక్షల

మిగతా 2 లో



### కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం

# శుభవార్త

విభజన హామీలలో మరో దాని నెరవేర్చిన కేంద్రం ప్రభుత్వం

### ఆర్ఎంయు ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం

**ఉమ్మడి వరంగల్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం ప్రభుత్వం నెరవేర్చింది. ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ (ఆర్ఎంయు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాజీపేటలోని వ్యాగన్ ఫ్యాక్టరీని కేంద్ర రైల్వేశాఖ అప్ గ్రేడ్ చేసింది.**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది. 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే. 2014లో ఏపీ విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రం ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2023లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై ఓ ప్రకటన చేసింది కానీ అమల్లోకి రాలేదు. మరోవైపు దక్షిణ భారతదేశానికి గేట్‌వేగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా చేయాలని పలువురు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర, దక్షిణ ధ్రువాలను కలపడంతో పాటు బొగ్గు రవాణాలో కీలకంగా ఉన్న


మిగతా 2 లో

# కారు స్టీరింగ్ చేతిలో ఉంది

### రెండు పార్టీల ఆటల్ని కట్టించేది బీజేపీయే... బీజేపీ తెలంగాణ సంచలన ట్వీట్

తెలంగాణ బ్యూరో, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): కారు స్టీరింగ్ చేతిలో ఉందని అందరికీ తెలుస్తూనే ఉందని, మీ రెండు పార్టీల ఆటల్ని కట్టించేది బీజేపీయేనని బీజేపీ తెలంగాణ సంచలన ట్వీట్ చేసింది. ఈ సందర్భంగా 2024 కు ముందు, 2024 కు తర్వాత అని ఆసక్తికర ఫోటోను పోస్ట్ చేసింది. దీనిపై బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఓటుకు నోటు కేసు గతి ఏమయిందో తెలుసని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్

మిగతా 2 లో






## పదో తరగతి పరీక్ష విధానంలో

# కీలక మార్పులు

**అమల్లో ఉన్న ఇంటర్నల్ మార్కుల విధానం ఎత్తివేత**

**ఇకపై వంద మార్కులకు పదో తగరతి పరీక్షలు**

హైదరాబాద్, నవంబర్ 28. (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పదో తరగతి పరీక్ష విధానంలో కీలక మార్పులు చేసింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ఎత్తివేసింది. ఇకపై పదో తగరతి పరీక్షలు వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఇంటర్నల్ మార్కుల అసవరం లేదని భావించిన

మిగతా 2 లో

### ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికరమైన వీడియోను పోస్ట్ చేసిన ప్రధాని

వివిధ దేశాలలో భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ప్రదర్శన




న్యూ ఢిల్లీ, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయులు ఉంటారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇతర దేశాల్లో స్థిరపడ్డా భారతీయులు మన సంస్కృతిని, సంప్రదాయాలను మాత్రం వీడడం లేదు. మన పండుగలను విదేశాల్లో జరుపుకుంటున్నారు. ఇదే విషయాన్ని తాజాగా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా

మిగతా 2 లో



## ఖాళీకానున్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికపై పీసీసీ చీఫ్ సమావేశం

**డిసెంబర్ 30న ప్రకటించనున్న ఓటర్ల తుది జాబితా**

హైదరాబాద్, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఖాళీకానున్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నిక, నామినెటెడ్ ఖాళీల భర్తీ, పార్టీ సంస్థాగత నిర్మాణం అంశాలపై పీసీసీ చీఫ్ బీ.మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్ లో గురువారం కీలక

మిగతా 2 లో

ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా

## క్రిస్మస్ వేడుకలు

**ఏర్పాట్లకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు**

200 ప్రాంతాలు, 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేడుకలు



హైదరాబాద్, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 200 ప్రాంతాలు, 95 అసెంబ్లీ

మిగతా 2 లో



## గురుకులాలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు

**ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని గురుకులాలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆహారభద్రతపై ముగ్గురు సభ్యులతో కూడిన టాస్క్‌ఫోర్సు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, విద్యాసంస్థ అధికారి, జిల్లాస్థాయి

మిగతా 2 లో

## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ షార్ట్ వీడియో విడుదల

**డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ కార్యక్రమంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సినీ పరిశ్రమలు యువతకు అవగాహన కల్పించాలని సూచించిన విషయం తెలిసిందే. టికెట్ రేట్ల పెంపు విషయంలో అనుమతి అంటూ వచ్చే వారికి ఆయన ఓ షరతు పెట్టారు. సినిమాలో నటించే వారితో డ్రగ్స్, సైబర్ నేరాలపై

మిగతా 2 లో

# మరో నెలన్నర రోజుల్లో స్థానిక సంస్థల సమరం





తెలంగాణ బ్యూరో, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): మరో నెలన్నర రోజుల్లో స్థానిక సంస్థల సమరంతో తెలంగాణ వేడెక్కే అవకాశం కనిపిస్తోంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తులు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతతో పాటు రిజర్వేషన్లలో మార్పులు చేర్పులపై వేగం పెంచినట్లు సమాచారం. మొత్తం మూడు ఫేజ్‌లలో పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇదివరకే ప్రకటించింది. అయితే తాజా సమాచారం ప్రకారం జనవరి 14వ తేదీన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానిదే తుది నిర్ణయమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ఉంటాయని ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇదివరకే ప్రకటించింది. అలాగే శాసనసభ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను రూపొందించింది.

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలగనుంది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఇందు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అయితే 2017లో దేశంలో ఎక్కడ కూడా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా2018 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని లాతూర్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రూ.625కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఒత్తిడి పెరగటంతో 2023 జూలై 8న కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమకు ప్రధాని మోదీ భూమి పూజ చేశారు. 2025లోగా పూర్తయ్యేలా రూ.521కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అయితే కోచ్ ఫ్యాక్టరీతో సుమారు 60వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని.. వ్యాగన్ పరిశ్రమ ద్వారా 2వేల మందికి కూడా ఉపాధి లభించే అవకాశాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికరమైన వీడియోను పోస్ట్ చేసిన ప్రధాని





మొదటి పేజీ తరువాయి

ప్రస్తావించారు ప్రధాని నరేంద్రమోదీ. ఈ విషయమై ఓ ఆసక్తికరమైన వీడియోను పోస్ట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు వెళ్లిన సమయంలో ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున ఆయనను కలవడానికి వస్తుంటారు. ఎయిర్ పోర్ట్‌లో మోదీ నామం మారు మోగే సందర్భాలు కూడా ఎన్నో చూసే ఉంటాం. ఇక భారతీయత ఉట్టిపడేలా అక్కడి ప్రజలు నిర్వహించే కార్యక్రమాలు ఆకట్టుకుంటుంటాయి. ఇలాంటి అద్భుత క్షణాలకు సంబంధించిన వీడియోను తాజాగా ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ వీడియోతోపాటు భారతీయ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది. నేను ఎక్కడికి వెళ్లినా, మన చరిత్ర, సంస్కృతి పట్ల నాకు అపారమైన ఉత్సాహం కనిపిస్తుంది. ఇది చాలా సంతోషకరం అంటూ రాసుకొచ్చారు. మోదీ షేర్ చేసిన వీడియోలో ఆస్ట్రియాకు చెందిన సంగీత కళాకారులు రకరకాల ఇన్‌స్ట్రుమెంట్స్‌తో వందేమాతరం గీతాలపన చేయడం. పొలాండ్ మాస్కోలో గార్బా డ్యాన్స్, భూటాన్‌లో దాండియా ఇలా ఆయా దేశాల్లో భారతీయ సంస్కృతిని ఉట్టి పడేలా చేపట్టిన ఈవెంట్స్ ఉన్నాయి.


## కారు స్టీరింగ్ చేతిలో ఉంది

మొదటి పేజీ తరువాయి




కేసు ఏమైతుందో అందరికీ తెలుసని అన్నది. అలాగే కాళేశ్వరం దొంగను చెర్లపల్లి లో పెడతా అని ఒకడు గెలిస్తే మూసి సుందరీకరణ దొంగను అంతు చూస్తా అని ఒకడు అనవట్టె! అని, పైకి ఒకళ్ళను ఒకళ్ళు గిచ్చుకున్నట్టు చేస్తరు, కానీ నిజానికి మీవి గిల్లికజ్జాలు అని ప్రజలకు తెలుసు! అని విమర్శలు చేసింది. అంతేగాక బీఆర్ఎస్ ప్రభుత్వంలోకి కాంగ్రెస్ వాళ్లను పిలిచి మంత్రి పదవులు ఇచ్చింది చూశామని, కాంగ్రెస్ ప్రభుత్వంలోకి బీఆర్ఎస్ ఎంతమంది ఎమ్మెల్యేలను పంపించిందో చూశామని వ్యాఖ్యానించింది. ఓ ఆదివాసీ ఆడబిడ్డను రాష్ట్రపతి అవ్వకుండా ఆపేందుకు చెయ్యి పార్టీ కారు పార్టీతో చేతులు కలపడం దేశమంతా చూసి ఛీ కొట్టిన విషయం మర్చిపోయావా? అని, ఉపరాష్ట్రపతిని ఓడించడానికి భుజం భుజం కలిపిన సంగతి మరిచిపోయావా? అని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ఆఖిరికి తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యుడిని బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే ఎన్నుకున్నారు కదా! అని, లాభాల కోసం, లావాదేవీల కోసం ఎవరు ఎవరితో కుమ్మక్కై లిక్కర్ దందాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసిర్రో అందరికి తెలుసని, దందాల్లో అడ్డంగా దొరికిన బీఆర్ఎస్ చెల్లి తరపున కోర్టులో ఏ కాంగ్రెస్ నాయకుడు వాదించాడో అందరికి తెలుసని దుయ్యబట్టింది. అందుకే కారు స్టీరింగ్ పైలంగా చేతిలోనే ఉంది! అని, మీ రెండు పార్టీల ఆటల్ని కట్టించేది మీ కట్టు కథల్ని బట్టబయలు చేసేది బీజేపీ కాబట్టే మీ ఏడుపులు, పెడ బొబ్బలు అని ఎక్స్ లో రాసుకొచ్చింది.

## జిల్లా కలెక్టర్‌కు కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి



తెలంగాణ బ్యూరో, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఐఏఎస్ అధికారుల సంఘం సభ్యులు స్పందిస్తూ లేఖ విడుదల చేశారు. ఈ లేఖలో ప్రభుత్వ కార్యాలయాలను ఆక్రమించే వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగులపై దుష్ప్రచారం చేయడం ఆనవాయితీగా మారడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. అలాగే సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌పై కేటీఆర్ చేసిన నిరాధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, సివిల్ సర్వీస్ అధికారిపై వ్యక్తిగతంగా బహిరంగ వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని లేఖలో పేర్కొన్నారు. ఇక సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని, కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, కలెక్టర్ కు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఐఏఎస్ అధికారుల సంఘం సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కాగా నిన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ భవన్ లో దీక్షా దివస్ సన్నాహాక సమావేశంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. ఇక్కడి కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్నాడని, మా పార్టీ నాయకులను పార్టీ మారాలని అడుగుతున్నాడని, ఇటువంటి సన్నాసిని కలెక్టర్ గా తీసుకొచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక మీరు ఎవ్వరూ భయపడవద్దని, వీళ్లు బీఆర్ఎస్ వెంట్రుక కూడా పీకలేరని, రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు ఎవరూ మనల్ని ఏమీ చేయలేరని అన్నారు. ఇక అతి చేస్తున్న కలెక్టర్లు, అధికారులు రాసిపెట్టుకోండి అంటూ కాంగ్రెస్ కార్యకర్తల్లాగ వ్యవహరిస్తే మళ్లీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ షార్ట్ వీడియో విడుదల

మొదటి పేజీ తరువాయి

రెండు నిమిషాల అవగాహన వీడియో చిత్రీకరించాలని సీఎం సూచించారు. సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సినీ పరిశ్రమపై ఉందన్నారు. దీంతో పలువురు సినీ నటులు తమ సినిమాలు విడుదల అయ్యే ముందు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రముఖ టాలీవుడ్ నటుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గురువారం ఎక్స్ వేదికగా అవగాహన కల్పించే షార్ట్ వీడియో విడుదల చేశారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి సహకరించాలని అల్లు అర్జున్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన వాళ్ళు టోల్ ఫ్రీ నెంబర్ 1908కి కాల్ చేయాలని చెప్పారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ పోలీసులకు సీఎంవోకు నార్కోటిక్ బ్యూరోకు ట్యాగ్ చేశారు. కాగా, అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 ది రూల్ డిసెంబర్ 5వ తేదీన విడుదల అవుతున్న విషయం తెలిసిందే.

## ఖాళీకానున్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికపై పీసీసీ చీఫ్ సమావేశం



మొదటి పేజీ తరువాయి

సమావేశం నిర్వహిస్తున్నారు. శాసనమండలిలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలు టీ. జీవన్ రెడ్డి (కాంగ్రెస్), ఇదే జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 29న ముగియనున్నది. ఈ తేదీ నాటికి వీరి స్థానాల్లో కొత్త ఎమ్మెల్సీల ఎన్నిక ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను డిసెంబర్ 30న ఎన్నికల సంఘం ప్రకటించనుంది. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానమైన మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి మంత్రులు, ఇంచార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులతో మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కొండ సురేఖలు సమావేశానికి హాజరయ్యారు. ఆ జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల స్థానానికి పార్టీ అభ్యర్థి ఎంపిక, గెలుపు వ్యూహాల అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానమైన ఈ ఎమ్మెల్సీ స్థానానికి వెలిజాల రాజేందర్, విద్యా సంస్థల అధినేత నరేందర్, కేకే మహేందర్ రెడ్డి సహా పలువురు ఆశావహులు టికెట్ ఆశిస్తున్నారు. అయితే తిరిగి సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికే మరోసారి టికెట్ ఇస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికతో పాటు మార్చిలో ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ స్థానాల ఎమ్మెల్సీ ఎన్నికలపైన, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపైన కూడా ఈ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలిచిన తరహాలోనే తమ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి గెలుచుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది.

## జనవరి నుంచి ప్రారంభంకానున్న మెట్రో ప్రాజెక్టు రెండో దశ

మొదటి పేజీ తరువాయి

మంది ప్రయాణికులు హైదరాబాద్ మెట్రో రైలుని ఉపయోగించారు. ఫేజ్-1 హైదరాబాద్ మెట్రో రైల్‌లో భాగంగా, మియాపూర్ నుండి 30 కి.మీ మేర 7 సంవత్సరాల క్రితం అమలులోకి వచ్చింది. ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు 57 స్టేషన్లతో 3 కారిడార్లలో 69 కిలోమీటర్లకు విస్తరించింది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు ప్రాజెక్ట్‌గా హెచ్ఎంఆర్ ప్రత్యేక గుర్తింపును కలిగి ఉంది. వచ్చే ఏడాది జనవరి మొదటి వారం నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ పనులు ప్రారంభమవుతాయని హెచ్ఎంఆర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ రెడ్డి తెలిపారు. జాయింట్ వెంచర్ మోడ్‌లో 24 వేల 29 కోట్ల రూపాయల వ్యయంతో 76 కి.మీలకు పైగా లైను దశ-%××% యొక్క ఐదు కారిడార్‌లను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 18 శాతం భరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, 48 శాతం వనరులను అప్పుల ద్వారా సేకరిస్తామని, 4 శాతం మాత్రమే పిపిపి విధానంలో తీసుకుంటామని ఆయన వివరించారు. మొత్తం ఫేజ్-2లో విమానాశ్రయానికి సమీపంలో కేవలం 1.6 కి.మీ దూరంలోనే భూగర్భ కారిడార్ ఉంటుందని ఆయన తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌లో 11 వందల ఆస్తులు మినహా మిగిలినవన్నీ ప్రభుత్వ ఆస్తులేనని చెప్పారు.

## గురుకులాలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు

మొదటి పేజీ తరువాయి

అధికారులు ఆ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారని తెలిపారు. కాగా గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధిపేటలోని గురుకుల పాఠశాలలను తనిఖీ చేసి ఆహార పదార్థాలను, కనీస వసతులను పరిశీలించారు. హాస్టళ్ల పర్యవేక్షణపై ప్రభుత్వం కమిటీలను నియమిస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి ఏ కారణం వల్లనైనా అస్వస్థతకు గురైనా ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. ఇటీవల పలు గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో, పాఠశాల మధ్యాహ్న భోజనాల్లో ఫుడ్ పాయిజన్ జరిగి వందలాది మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలపై హైకోర్ట్ రాష్ట్ర ప్రభుత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యత పాటించాలని ఎన్నిసార్లు సూచించినా నాణ్యత లేని ఆహారం అందించడంపై సీరియస్ అయ్యారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ స్కూల్స్, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల్ని కన్నబిడ్డల్లా చూసుకోవాలని, పౌష్టిక ఆహారం అందించే విషయం అలసత్వానికి, ఆలస్యానికి తావు ఇవ్వొద్దని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. తరచూ పాఠశాలలు, గురుకులాలను తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే మాగనూర్ ఘటనలో బాధ్యులైన వారిపై వేటు వేసి, సంబంధిత నివేదికలను సమర్పించాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

## పదో తరగతి పరీక్ష విధానంలో కీలక మార్పులు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గ్రేడింగ్ విధానంలో ఫలితాలు ఇస్తున్న నేపథ్యంలోనే ఇంటర్నల్ మార్కులను తీసివేయాలని ప్రభుత్వం ఆలోచించింది. దీంతో ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని పూర్తిగా రద్దు చేసింది. ఇకపై పదో తరగతి పరీక్షలు 100 మార్కులకు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇదిలా ఉంటే ఇప్పటి వరకు పదో తరగతి పరీక్షల విషయంలో ఇంటర్నల్, ఎక్స్‌ట్రనల్ మార్కుల విధానం అమల్లో ఉన్న విషయం తెలిసిందే. మొత్తం 100 మార్కులకు గాను 20 శాతం మార్కులు స్కూల్లో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా టీచర్లు వేసేవారు. మిగతా 80 మార్కులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించే వారు. అయితే ఇప్పుడు ఈ విధానాన్ని పూర్తిగా రద్దు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు

మొదటి పేజీ తరువాయి



నియోజకవర్గాల్లో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జీహెచ్ఎంసీతో పాటు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కమిటీలు వేయాలన్నారు. క్రిస్మస్ సంబురాల నిర్వహణపై ప్రజాభవన్‌లో సెలబ్రేషన్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులతో ఇటీవలే భట్టి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి అటెండ్ అవుతారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న అన్ని చర్చిల పెద్దలు పాల్గొనేలా చూడాలి. ఈ మేరకు వారందరికీ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ ఇన్విటేషన్లు పంపాలి. సోషల్ వర్క్, మెడికల్, ఎడ్యుకేషన్, స్పోర్ట్స్, ఫైన్ ఆర్ట్స్ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న సంస్థలకు సీఎం నగదు పురస్కారాలు అందజేస్తారు. దీని కోసం సంస్థలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటది. ఈ బాధ్యతలు క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ సబిత చూసుకుంటారు అని భట్టి తెలిపారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులకు మార్గదర్శకాలు జారీ

మొదటి పేజీ తరువాయి




తెలంగాణ బ్యూరో, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ధరణి పోర్టల్ లో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్న బాధితుల కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో భాగంగా అదనపు కలెక్టర్, ఆర్డీవో స్థాయిలో ధరణి దరఖాస్తుల పరిష్కారించేలా గురువారం భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ మార్గదర్శకాలు జారీ చేశారు. ధరణి కమిటీ ఇచ్చిన సూచనల మేరకు ఈ మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఈ సర్క్యులర్ లో పేర్కొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు సిద్ధమైన విద్యా కమిషన్

మొదటి పేజీ తరువాయి

నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో పర్యటించి అక్కడి సమస్యలను, పరిస్థితులను కమిషన్ పరిశీలించనుంది. ఈ పర్యటనలో కమిషన్ ఛైర్మన్ తోపాటు, కమిషన్ సభ్యులు ప్రొ. విశ్వేశ్వర్, వెంకటేష్, జ్యోత్స్నలు పాల్గొననుండగా ఈ పర్యటనలకు సహకరిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కాగా గురువారం కమిషన్ బృందం హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ లో పర్యటన చేపట్టింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## తెలుగు రాష్ట్రాల్లో ఆదానీ ప్రకంపనలు

అదానీ పేరు ఈ మధ్య కాలంలో ప్రతీ రాజకీయ నేత కామెంట్స్‌లో వినబడుతోంది. ఇప్పటి వరకు దేశ రాజకీయాల్లో గట్టిగా వినిపించే అదానీ పేరు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. అదానీతో ఒప్పందాలే తప్పు అన్నట్టు సీన్ మారింది. ఇటీవల కాలంలో అదానీ వ్యాపారాలపై వస్తున్న విమర్శలు కారణంగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. దేశ సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీది రెండో స్థానం. ఆయనకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. ఇటీవల అమెరికా సెక్యూరిటీస్ అండ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్ ప్రకారం 5 రాష్ట్రాల్లో సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు ముడుపులు ఇచ్చారని ఆరోపణ. కీలక వ్యక్తులకు 2,029 కోట్లు చెల్లించారన్నట్టు విమర్శలు ఉన్నాయి. ఏపీలోని కీలక వ్యక్తులకు 1750 కోట్లు చెల్లించారని ఎఫ్. బీ. ఐ ప్రకటనలో తేలింది. ఇది ఇప్పుడు ఏపీలో అప్పట్లో సీఎంగా ఉన్న జగన్ మెడకు చుట్టుకుంటుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ వివాదంపై అప్పటి ఏపీ విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి కూడా స్పందించారు. అర్థరాత్రి సంతకం చేయమని ఒత్తిడి చేస్తే తాను చేయలేదని చెప్పారు. కేబినెట్ మీటింగ్‌లో ఈ ఒప్పందానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుందని వివరించారు. ఆ విషయంలో వాస్తవాలు తనతో చర్చించలేదని, అందుకే అర్ధరాత్రి సంతకం చేసేందుకు నిరాకరించినట్లు చెప్పారు. ఇందులో తన ప్రమేయం ఏదీ లేదన్నారు. ముడుపుల విషయం ఏదీ తనకు తెలియదని అప్పటి విద్యుత్ శాఖ మంత్రి బాలి నేని స్పష్టం చేశారు. మంత్రిగా ఆ ఒప్పందంలో, ముడుపుల ఆరోపణల్లో తన ప్రమేయం ఏదీ లేదని అప్పటి సీఎం జగన్ ప్రమేయం ఉన్నట్లు తేల్చేశారు. దీంతో ఇది వైఎస్‌ఆర్సీపీకి రాజకీయంగా దెబ్బ తగిలింది. ముడుపుల చెల్లింపు విషయంలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం జగన్ టార్గెట్‌గా స్పందించారు. జగన్ అవినీతి విశ్వవ్యాప్తమైందని విమర్శించారు. అమెరికాలో కేసు వివరాలు అన్నీ తమ వద్ద ఉన్నాయని దీనిపై చర్య తీసుకుంటామన్నారు. అయితే దీనిపై ఏపీ కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో అన్నది ఆసక్తి కరంగా మారింది. ఈ ఒప్పందంపై పూర్తి దర్యాప్తు చేస్తారా లేదా ఒక వేళ చేస్తే ఆ పర్యవసానాలు జగన్‌కే పరిమితం అవుతాయా లేదా అంతకు మించి విస్తరిస్తాయా అనేది తేలాల్సి ఉంది. ఇప్పటికే ఏపీలో కృష్ణపట్నం, గంగవరం పోర్టులను అదానీ గ్రూప్ లీజుకు తీసుకుంది. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది అన్నది ఆసక్తికరం. రాజకీయంగా మాత్రం జగన్‌ను ఇబ్బంది పెట్టే విషయం చంద్రబాబుకు దొరికినట్లే అంటున్నారు. మరి రానున్న రోజుల్లో దీనిపై చంద్రబాబు సర్కార్ ఎలా వ్యవహరిస్తుందో అన్నది మాత్రం వేచి చూడాలి. యూఎస్ సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఆరోపించిన వెంటనే వైఎస్‌ఆర్సీపీ స్పందించింది. ఏపీ ప్రభుత్వానికి ముడుపుల ఆరోపణలకు సంబంధం లేదని తోసిపుచ్చింది. ఏపీలో 7 గిగా వాట్ల సోలార్ పవర్ కోసం తాము అదానీ గ్రూప్‌తో ఒప్పందం చేసుకోలేదని తేల్చిచెప్పింది. సోలార్ పవర్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సెకీ )తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని వివరించింది. జగన్ సర్కార్ ముడుపులు తీసుకున్నారని టీడీపీ నేతలు విమర్శలు చేస్తుంటే, అదానీ గ్రూప్‌తో నేరుగా ఒప్పందమే చేసుకోనప్పుడు ముడుపుల ఆరోపణలు ఎలా వస్తాయని వైసీపీ కౌంటర్ ఎటాక్ చేస్తోంది. ఇలా తాజా రాజకీయాల్లో ఏపీలో అదానీ వ్యవహారం రాజకీయ రచ్చకు దారి తీసింది. ఏపీలో ముడుపుల వ్యవహారం వెలుగు చూడటంతో తెలంగాణలో కూడా రాజకీయ ఆరోపణలు వచ్చాయి. రాజకీయంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర ఆరోపణలకు దిగాయి. అదానీ మీకు ఫ్రెండ్ అంటే మీకు ఫ్రెండ్ అని ఎదురు దాడికి దిగే పరిస్థితి నెలకొంది. ఒక్క సారిగా ఈ విషయం తెలంగాణలో పొలిటికల్ హీట్ ను పెంచింది. బీజేపీ పై విమర్శలు గుప్పించే ప్రతీ సారి ఆ పార్టీ అదానీ- అంబానీల కోసమే పని చేస్తుందన్నది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. రైతులను, పేద ప్రజలను వదిలి సంపన్నుల కోసం పని చేసే ప్రభుత్వం మోదీ ప్రభుత్వం అన్నది గులాబీ పార్టీ నేతలు చేసే విమర్శ. అంతే కాకుండా రేవంత్ సర్కార్‌ను కూడా టార్గెట్ చేశారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ నుంచి వంద కోట్ల విరాళం, అదానీ గ్రూప్‌తో 12,400 కోట్ల ఒప్పందాలపై విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి కేంద్రంగా విమర్శలు చేశారు. ఓ వైపు అదానీ వ్యాపార శైలి, మోదీతో సాన్నిత్యంపై రాహుల్ గాంధీ విమర్శలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ సర్కార్ అంటకాగుతుందని విమర్శలు చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అదానీని తెలంగాణలో అడుగు పెట్టనీయ లేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెడ్ కార్పేట్ వేస్తున్నారని ఆరోపించారు. అవినీతి సొమ్ము కోసమే ఇదంతా చేస్తున్నారని విమర్శలకు దిగారు. తెలంగాణలో రేవంత్ సర్కార్ డ్యామేజ్ కంట్రోల్‌కి దిగింది. తన డ్రీమ్ ప్రాజెక్టు అయిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ప్రకటించిన వంద కోట్ల విరాళాన్ని తిరస్కరించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గౌతమ్ అదానీ భేటీ తర్వాత ఈ విరాళం ప్రకటించారు. ఆ తర్వాత దావోస్‌లో 12,400 కోట్ల పెట్టుబడులు తెలంగాణలో పెట్టేందుకు ఒప్పందం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణే తమ ప్రధాన ధ్యేయమని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఓవైపు అదానీతో వ్యాపార ఒప్పందాలపై బీఆర్ఎస్ నుంచి విమర్శలు వస్తున్నా రేవంత్ పట్టించుకోలేదు. అయితే అదానీపై అమెరికాలో కేసు వ్యవహారం వెలుగు చూడటంతో ఒక్కసారిగా రేవంత్ రూట్ మార్చారు. రాజకీయంగా ఇది ఇబ్బంది పెట్టకూడదన్న ఆలోచనతో స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు తిరస్కరిస్తూ లేఖ రాశారు. రాజకీయంగా నష్టం జరగకుండా జాగ్రత్త పడినట్లు ఈ నిర్ణయం ద్వారా అర్థం అవుతుంది. 12400 కోట్ల పెట్టుబడుల విషయంలో ఏం చేస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. దీంతో రేవంత్ సర్కారు నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. ఏది ఏమైనా అదానీ వ్యాపార శైలి అటు జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రకంపనలు రేపుతున్నాయి. ఆ కాకా రెండు తెలుగు రాష్ట్రాలను తాకడం విశేషం.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ తనిఖీ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఎస్ఎం కొత్తపల్లి, దూతపల్లి, అందుక తండా, గిద్దముత్తారం, వెలిశాల, టేకుమాట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గిద్ద ముత్తారం, వెలిశాల, టేకుమట్ల కేంద్రాల్లో రికార్డు లు నిర్వహణ, ట్యాబ్ ఎంట్రీలు పరిశీలించారు. సక్రమంగా నమోదులు చేయట్లేదని గమనించిన అదనపు కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు నిర్వహణ, ట్యాబ్ ఎంట్రీ నమోదులో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని, నిర్లక్ష్యంగా వ్యవరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేస్తుంటే మీరు మాత్రం తేలిగ్గా తీసుకుంటున్నారని. ఇంచార్జి లోని అసంతృప్తి వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని రానున్న రోజుల్లో బాగా రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున జాప్యం చేయొద్దని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలు, రోజువారీ నమోదు ప్రక్రియలను సక్రమంగా నిర్వహించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రోజువారీగా మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, తహసీల్దార్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ తనిఖీలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం మల్హర్ మండలంలోని తాడిచర్ల, పెద్ద తుండ్లలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యత గల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచకుండా ట్యాగ్ చేసిన మిల్లులకు వెంటనే రవాణా చేయాలని అధికారులను ఆదేశించారు. 17 శాతం తేమ ఉంటే జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తేమ శాతాన్ని పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఆదేశించారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు విడివిడిగా ఉండాలని, కలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. డేటా సిబ్బందిని రోజుకు ఎన్ని ఫారాలు ఆన్లైన్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్వే సమగ్ర సమాచారం పూర్తిగా గోప్యతగా ఉంచాలని బయటికి వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతర్జాతీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి గ్రంధాలయ భవనం, సహకార సంఘ భవనాలను పరిశీలించి, పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని తెలిపారు. జిల్లా సహకార అధికారి వాల్యానాయక్, తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యాం సుందర్, పిఏసీఎస్ చైర్మన్ విప్పా. మొండెయ్య, సీఈఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): వసతి గృహాలు, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంలో ఆహార నాణ్యత పరిశీలనకు విద్యార్థులతో ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు ప్రతి శుక్రవారం విద్యార్థుల తో సహపంక్తి భోజనం చేయాలని సూచన. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బియ్యం, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాణ్యత పాటించాలని ఆదేశిం చారు. నాణ్యత లోపించిన వస్తువులను వాడరాదని సంబంధిత ఎస్ఓ (స్పెషల్ ఆఫీసర్)ను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముకాముఖీ చర్చ నిర్వహించి, అల్పాహారం మరియు భోజన సదుపాయాల నాణ్యత గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం, భోజనం బావుం టుందా, సరిపోను పెడుతున్నారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమాదానికి సంతృప్తి చెందిన కలెక్టర్ భోజనం రుచిగా ఉందని ఎస్ఓను, వంట సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఆహార నాణ్యతను పాటించాలని స్పష్టంగా సూచించారు. చలికాలంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్ ఓ. ప్లాంటు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేశారు కానీ మరమ్మతులు చేపించాల్సి ఉందని ఎస్ఓ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రవి కుమార్, ఎస్ ఓ మహేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో

### విద్యార్థులకు డ్రస్సులు పంపిణీ

### దాత అల్లాని సతీష్ సుప్రియ డ్రెస్సెస్




నేరేడుచర్ల, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): మిర్యాలగూడ సుప్రియ రెడీమేడ్ డ్రెస్సెస్ షాపు యజమాని అల్లాని సతీష్ సౌజన్యంతో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు 25 మందికి 15వేల రూపాయల విలువైన దుస్తులను క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతుల మీదుగా విద్యార్థులకు అందించడమైనది క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో పేద విద్యార్థులకు దుస్తులు అందించడం అభినందనీయం అదేవిధంగా సుప్రియ డ్రెస్సెస్ మిర్యాల గూడ వారికి కూడా లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నా ము ప్రతి సంవత్సరం సుప్రియ రెడీమేడ్ డ్రెస్సెస్ వారు ఈ విధంగా పేద పిల్లలకు దుస్తులను అందించడం అభినందనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ రావిరాల శౌరి పాఠశాల ఉపాధ్యాయులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఎంబాలు ఎడవెల్లి జానయ్య కురివెళ్ల శ్రీనివాసరావు మొదలగువారు పాల్గొన్నారు

## ధాన్యానికి 500 బోనస్.. రైతులు సంబరాలు

### సీఎం ఎమ్మెల్యేకు పాలు ధాన్యం అభిషేకాలు



దేవరకద్ర, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): రైతుల ఖాతాలోకి వరి ధాన్యం సన్న రకం పంటకు అదనంగా క్వింటల్ కు రూ.500 ల బోనస్ జమ కావడంతో మండల పరిధిలో రైతుల సంబరాలు అంబరాన్నంటాయి. వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి వరి ధాన్యం క్షిరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, రైతులు, నాయకులు ఆనందంతో ఒకరినొకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, నాయకులు పోతురాజు రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సందు శేషన్న, గట్టన్న, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీచైర్మన్ జన్ను వెంకటనారాయణ, నాగన్న యాదవ్,నాయకులు వివిధ గ్రామ అధ్యక్షులు నాయకులు ముఖ్యంగా తిర్మ లాయపల్లె గ్రామ రైతులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ గ్రంధాలయ చైర్మన్



గోవిందరావు పేట, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పస్రా గ్రామం మాజీ ఎంపీటీసీ ఎలిషాల స్వరూప కుమారుడు రాము వివాహానికి వచ్చిన మాజీ గ్రంథాలయ సమస్త చైర్మన్ కోరిక గోవిందు నాయక్ దంపతులను ఆశీర్వదించారు. ఈ చిత్రంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రదీప్ రావు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తలసీల ప్రసాద్ రావు వైస్ ఎంపీపీ సుదినేని లక్ష్మారెడ్డి సాం సోత్ రాజన్న నాయక్ శ్యామల సమ్మిరెడ్డి చందర్ రాజు పుల్లయ్య రమేష్ స్వరూప దంపతులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమంపై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కరదీపిక విడుదల




ములుగు జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మరియు జాతీయ ఆరోగ్య మిషన్, ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య ఆరోగ్య అధికారుల కరదీపికను ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కరదీపిక గ్రామీణ స్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కరదీపిక లోని అంశాలను ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా తెలిపి వారి ఆరోగ్య ని పెంపొందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, ఇన్చార్జి డెమో సంపత్ పాల్గొన్నారు.

## దీక్షా ధివాస్ కోసం ముమ్మర ఏర్పాట్లు



వనపర్తి, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కె.టి.ఆర్ పిలుపు మేరకు జిల్లా పార్టీ కార్యాలయం (నాగవరం) దగ్గర ప్రతిష్ఠాత్మకంగా శుక్రవారం దీక్షాదివాస్ కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేజ్ అలంకరణ, అమరవీరుల స్థూపం, తెలుగుతల్లి విగ్రహం, కె.సి.ఆర్ కాటౌట్, ఆనాటి ఉద్యమ స్మృతులు గుర్తు చేసేవిధంగా ఫోటో ప్రదర్శన తదితర ఏర్పాట్లను పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మైనారిటీ నాయకులు ముద్దుసర్, ఆలీం, శివ, లక్ష్మణ్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నేడు జరగబోయే దీక్షా ధివాస్ కార్యక్రమాన్ని ఉదయం 10:30 గంటలకి బి.ఆర్.ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీ నందు "ఫీల్డ్ స్టాఫ్, మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ " గా మహబూబాబాద్ జిల్లా పరిధిలో పనిచేయటకు ఇంటర్ ఆ పైన విద్యార్హతతో ద్విచక్ర వాహనంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉండి ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేదీ. 30.11.2024 రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 30.11.2024 న ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్హత కాపీలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# అపోలో ఫార్మసి వారి సౌజన్యంతో జాబ్ మేళా విజయవంతం

**నిరుద్యోగ యువతీ యువకులు 28 మంది హాజరు**




ములుగు జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోనీ నిరుద్యోగ యువతీ యువకుల కొరకు గురువారం అపోలో ఫార్మసి హైదరాబాద్ వారి సౌజన్యంతో సంక్షేమ భవన్ లో జిల్లా ఉపాధి కార్యాలయం ములుగు జిల్లా ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈట్టి జాబ్ మేళా ఉదయం 10.00 గంటలకు ప్రారంభమై ములుగు జిల్లాలోని వివిధ మండలాల నుంచి (28) మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరైనారు. జాబ్ మేళానకు హాజరైన దరఖాస్తు చేసుకున్న వారి నుండివారి యొక్క అర్హత సర్టిఫికెట్లు పరిశీలించి అర్హత గల యువకులకు (4) ఉద్యోగం అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగినది. అపోలో ఫార్మసీ హెచ్ఆర్ రఘుపతి మాట్లాడుతూ ఇంకా ఎవరైనా అర్హత ఉన్నవారు ములుగు జిల్లా ఉపాధి కార్యాలయ అధికారిని సంప్రదిస్తే అర్హత గల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ములుగు జిల్లా ఉపాధి కల్పన అధికారి తుల రవి మాట్లాడుతూ ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంత యువతీ యువకులు మరియు గ్రామీణ ప్రాంతం వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, యువకులు పెద్ద ఉద్యోగం కొరకు కాలయాపన చేయకుండా దొరికిన ఉద్యోగంలో చేరి అనుభవాన్ని గడించాలని కోరినారు. యువకులు వివిధ రంగాలలో పని చేస్తూ అనుభవాన్ని గడించి సొంతగా పరిశ్రమలు లేదా కంపెనీలు గాని స్థాపించుట కొరకు ఆలోచన చేయాలని పిలుపునిచ్చినారు. ఇట్టి సమావేశంలో హనంకొండ జిల్లా ఉపాధి అధికారి ఎం. మల్లయ్య మరియు రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారి రవీందర్ హాజరై యువతీ యువకులకు వివిధ అంశాలపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.

# అంగరంగ వైభవంగా ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు

**-ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**- అలరించిన సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాట**



వరంగల్, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిహౌజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ ఆర్ ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ తో కలసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని అన్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతను చాటుతూ ప్రముఖ రాష్ట్ర జానపద కళాకారుడు అంతడపుల నాగరాజు బృందం ప్రదర్శించిన నృత్యరూపకం ప్రత్యేకంగా నిలిచింది. తెలంగాణ అమరవీరులు, కవులు, కళాకారులు, పల్లెసంస్కృతి, గ్రామదేవతల బోనాలు, పోతురాజుల విన్యాసాలు, గణేశ్ ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, పీరీలు, దేశభక్తి, సమ్మక్కసారలమ్మ పూజలను ప్రతిబింబిస్తూ తమ అభినయాలతో అలరించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బృందం తమ ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అంతకుముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, పలువురు కళాకారులు, కళాభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# నేడు ప్రజాపాలన ప్రజా ర్యాలీ, కళా ప్రదర్శనల కార్యక్రమం

**- జూనియర్ కళాశాల మైదానం నుండి ర్యాలీ ప్రారంభం**
**- డి ఎల్ ఆర్ గార్డెన్ లో కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): నేడు జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందనీ, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ గార్డెన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమయి, డి ఎల్ ఆర్ గార్డెన్ చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు నుండి రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్,
డి పి ఆర్ ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, ఎం పి ఓ రహీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల మండలం లక్ష్మీపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేపట్టిన కొనుగోలు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపు, ఇంకా ఎంత ధాన్యం రానుందనే వివరాలను అధికారులను, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్
లక్ష్మీపురం లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి ఎంతమంది చిన్నారులు వస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో విద్యుత్తు లైటు, ఫ్యానును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ మేనేజర్ మహేందర్, తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో ఆంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ల అమలుకై పోరాడుదాం

**- డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె. శ్రావణ్**



హన్మకొండ, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): గురువారం ములుగు రోడ్డు జంక్షన్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె. శ్రావణ్ మాట్లాడుతూ ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించాలని, స్త్రీ- పురుష సమానత్వంకై పోరాడిన గొప్ప మహనీయుడు పూలె అని అసమానతలు, అంటరానితనం, అస్పృశ్యత, ఆదివాసి, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలపై దాడులేని సమాజం కోసం పూలె స్ఫూర్తితో పోరాడుదాం అని జనాభా దామాషా ప్రకారం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల అమలుకై పోరాడాలన్నారు. అదేవిధంగా ఆ సంఘ రాష్ట్ర కో- కన్వీనర్ ఎం. గణేష్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆలోచన విధానంతో ఈ దేశంలో బ్రాహ్మణీయ ఆదిపత్య అగ్రకుల మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడలని, దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పూలే అందించిన స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్ శివ, జిల్లా నాయకులు సుచేందర్, సాదిక్, అనిల్, అశోక్, రమ్య, సౌమ్య లతో పాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు అవగాహన సదస్సును ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు



దేవరకద్ర, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ వద్ద నిర్వహిస్తున్న రైతు పండుగ సందర్భంగా రైతు అవగాహన సదస్సు ను ప్రారంభించి స్టాల్స్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వైద్య ఆరోగ్య శాఖ, మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు.రైతు అవగాహన సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన 150 స్టాళ్లను పరిశీలించి,తదనంతరం రైతు అవగాహన సదస్సు విచ్చేసిన రైతులతో మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆదర్శ రైతులు, వ్యవసాయ రంగ మేధావులు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు, తెల్లకార్డు లేకపోవడం, బ్యాంకు, ఆధార్ కార్డుల్లో పేర్లు, వివిధ సాంకేతిక కారణాల చేత రుణమాఫీ అందని రైతులకు ఎల్లుండి జరగబోయే రైతు పండుగ సభలో ముఖ్యమంత్రి గారు శుభవార్త చెప్పి వారికి రుణాలు మాఫీ చేస్తారని తెలియజేశారు. రైతును రాజు ను చేయడమే తమ ప్రభుత్వ దేయమని పేర్కొన్నారు. తదనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు.రుణమాఫీ అమలు చేయడంతో పాటు,బోనస్ ను సైతం రైతులకు అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రైతుబంధు పథకం అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి సభలో కీలక ప్రకటన చేస్తారని తెలిపారు. రైతు పండుగ సందర్భంగా రైతు అవగాహన సదస్సులో రైతులకు వ్యవసాయ రంగంలో మరింత ప్రగతిని సాధించేందుకు శాస్త్రవేత్తలు అవసరమైన సలహాలు,సూచనలు చేస్తారని తెలిపారు.

# సమన్యాయం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే



నేరేడుచర్ల, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): సమన్యాయం కోసం జ్యోతిరావు పూలే నిరంతరం శ్రమించాడని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కొనియాడారు. సూర్యపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్ సి,ఎస్ టి మైనారిటీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను పలువురు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు సంఘ సేవకుడు అయిన జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలోనే సామాజిక రుగ్మతలపై పోరాడినాడని ముఖ్యంగా బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరుగుతున్న ఆ రోజుల్లో బాల్య వివాహాలను వ్యతిరేకించడమే కాకుండా వితంతువుల పునర్వివాహానికి బాటలు వేశాడని, సామాజిక ప్రజాస్వామ్యం సాధించడమే భారతదేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహానుభావుడు అని గుర్తు చేశారు. సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహాత్ముడు అని అణగారినవర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు. స్త్రీ స్వేచ్ఛ సాధకుడు సత్యశోధక్ స్థాపకుడు అని ఆయన అన్నారు.

సమాజంలో కుల వివక్షత పై అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మరియు మహిళలకు విద్యాభ్యాసం కల్పించడంలో దేశంలోని ఆదర్శవంతమైన పాత్ర పోషించాడని ఆయన గుర్తు చేశారు

సమాజంలో సగభాగమైన మహిళలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రభుత్వాలు అండగా ఉండడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి యువజన విభాగం మండల అధ్యక్షుడు యల్లబోయిన సింహాద్రి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న సామాజిక సేవా కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ బుద్ధా సంతోష్ బొల్లం అశోక్, వినయ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్ళ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

**సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): గురువారం, జిల్లాలోని పాలకుర్తి మండలంలోని అయ్యంగారిపల్లె, ముత్తారం గ్రామ పంచాయతీల్లో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ళ రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి వివరాలు అడిగారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తివివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి కాగానే అదే రోజు మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదు అని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తోన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఆపరేటర్ లు ఇక్కడ డేటా ఎంట్రీ చేస్తున్నారు? ఎవరెవరు ఎన్నెన్ని ఫార్మ్ లను పూర్తిచేశారు? అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఉదయమే స్టార్ట్ చేయాలనీ ప్రతి ఒక్కరు కనీసం రోజుకు 50 వరకు ఫార్మ్ లను నమోదు చేయాలని, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ట్రంకు పెట్టెల్లో భద్రపరిచిన సర్వే ఫార్మ్ లను తనిఖీ చేసి, ఎన్యూమరేషన్ బ్లాకుల వారీగా ఫార్మ్ లను డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు ఇవ్వాలని సూచించారు. డేటా ఎంట్రీ పూర్తి కాగానే మళ్ళీ జాగ్రత్తగా వాటిని భద్ర పరచాలాన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ ను విజయవంతం చేయాలి

**- సత్వరమే ఏర్పాట్లు చేయాలి**
**- క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టి సీఎం కప్ 2024ను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గురువారం సాయంత్రం సీఎం కప్ నిర్వాహణపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ తొలుత గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అన్ని స్థాయిలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. పోటీల నిర్వహణ తేదీలు వేదికల వివరాలను ముందస్తుగా వెల్లడిస్తూ అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఏలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మైదానాలు సిద్ధం చేయడం తో పాటు క్రీడాకారులకు భోజనం, విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను ప్రధానం చేయాలన్నారు. అన్ని స్థాయిలలో పక్షపాతం లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో హనుమ కొండ జిల్లా ముందంజలో నిలిచేలా చూడాలన్నారు. జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు వేదికయ్యే హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలోని మైదానాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు వసతికి సంబంధించి మరమత్తులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న రెజ్లింగ్ హాల్ నిర్మాణం తో పాటు మిగతా క్రీడా సదుపాయాలను సమకూర్చాలన్నారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 7,8 తేదీలలో గ్రామస్థాయిలో, మండల స్థాయిలో 10 నుండి 12, జిల్లాస్థాయిలో 16 నుండి 21లో ఎంపిక చేసిన క్రీడల్లో పోటీలు జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈవో , డీపీఓ, డిఇఓ,డి ఎం అండ్ హెచ్ ఓ, తెలంగాణ అథ్లెటిక్స్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు సారంగపాణి, మహ్మద్ కరీం, జిల్లాలోని వివిధ క్రీడ సంఘాల బాధ్యులు పి.రమేష్ రెడ్డి, టి.శ్యాం, శ్రీనివాస్ రెడ్డి, దస్రునాయక్ , లిల్లి ఫ్లోరెన్స్ క్రీడా శాఖ కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిరోజూ గంటన్నర పాటు గణితాన్ని సాధన చేయాలి

**- వంట సరుకులు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): గురువారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించి,మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయా మెనూకి సరిపడా గుడ్లు ఉన్నాయా లెవా అని నిర్వాహకులను అడిగారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ మెనూ కి సరిపడా వంట సరుకులు ఉన్నాయని, ఉల్లిగడ్డలు పాడవకుండా గాలికి ఆరబెట్టినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు.వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో మమేకమై ముచ్చటిం చారు. మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? ఉదయం అల్పాహారం ఎన్ని గంటలకు పెడుతున్నారు అని అడిగారు.ఈ నేపథ్యంలో వారు స్పందిస్తూ మెనూ ప్రకారంభోజనం అందిస్తున్నారని, ఉదయం అల్పా హారం 8:30 గంటలకు పెడుతున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు వివరిం చారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అభ్యాస దీపికను కచ్చితంగా అనుసరించాలని,ప్రతి రోజూ స్టడీ అవర్స్ లో గంటన్నరపాటు తప్పనిసరిగా అభ్యాస దీపికలోని గణిత శాస్త్రాన్ని సాధన చేయాలని,ఈసారి వంద శాతం ఫలితాలు సాధించాలని, 10/10 జీపీఏ రావాలంటే ప్రతి రోజూ బడికి హాజరు కావాలని, విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రత్యేక తరగతిలో వారంలో నాలుగు రోజులు గణితాన్ని సాధన చేయించాలని, ప్రతిరోజూ స్టడీ అవర్స్ లో రెండు సమస్యలను ఇచ్చి పరిష్కరించేలా చూడాలని, పాత ప్రశ్న పత్రాలను సాధన చేయించాలని టీచర్లను ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): సుజాతనగర్ వేపలగడ్డలోని వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణం, వంటగదులు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. కలిగే ఇతర ఇబ్బందులను గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాత్కాలిక భవనంలో గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేశామని పక్కా గృహం చేపట్టాలని కలెక్టర్ కు తెలుపగా వారం రోజుల్లో గురుకుల విద్యాలయానికి బిల్డింగ్ తోపాటు కావలసిన ఇతర సదుపాయాల ప్రతిపాదనలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం సుజాతనగర్ లోని జిన్నింగ్ మిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పత్తిలో తేమశాతం,రేటు వంటి కొనుగోలు విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అధికారులు సమకూరుస్తున్న వసతులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ బ్యూలారాణి, ఏవో నర్మద, రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి**
**విద్యార్థి సంఘాల నేతల డిమాండ్**



వనపర్తి, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనపూర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థి మృతిపై గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ఐఏఎస్ ని విద్యార్థి సంఘాల నేతలు కలసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ పాఠశాలలో బుధవారం ఉదయం 9:30 గంటల సమయంలో అనుమానాస్పదంగా విద్యార్థి చనిపోయాడు. కానీ పాఠశాల సిబ్బంది విద్యార్థి ఉరేసుకొని చనిపోయాడని నిర్ధారించారు.కానీ విద్యార్థి మృతి పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థి మృతి పై తమరి ఆధీనంలో సమగ్రమైన విచారణ జరిపించి మృతికి కారకులైన అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం తరపున 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరారు.వనపర్తి జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలు, హాస్టల్స్ లో తీవ్రమైన సమస్యలతో కొనసాగుతున్నాయి. వీటికి కారణం పై అధికారులు సకాలంలో పర్యవేక్షణ చేయకపోవడం ఒకవేళ చేసిన నామమాత్రంగా చేసి రావడం జరుగుతుంది. కావున అధికారులు తప్పనిసరిగా వారానికి ఒకసారి బస చేసి విధంగా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. పవన్ కుమార్,జీవీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ నాయక్, పి డి ఎస్ యు నాయకులు గణేష్, ఎమ్మెస్ఎఫ్ నాయకులు పరుశురాం, బిజివిఎస్ నాయకులు శివ నాయక్, బిఎస్ఎఫ్ నాయకులు రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మొగిలి, కుమార్, నీలోత్పల్, పి డి ఎస్ యు నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు విద్యా చందన తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు తాసిల్దార్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూములు మరియు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థల గుర్తింపు తదితర అంశాలపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. దానికిగాను ఆసక్తిగల మరియు ఉత్సాహవంతులైన యువతి మరియు యువకుల ను డేటా ఎంట్రీ చేయడానికి నియమించు కోవాలన్నారు. తాసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు మరియు కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించుకోవాలన్నారు. కొత్తగూడెం,పాల్వంచ, మణుగూరు, కరకగూడెం మరియు చర్ల మండలాల్లోడేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, ఎంట్రీ ఆపరేటర్లు డేటా ఎంట్రీ చేయనప్పుడు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లుఎంత సమయం పని చేశారు, ఎన్ని దరఖాస్తులు ఎంట్రీ చేశారు అన్న పూర్తి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. చంద్రుగొండ, ములకలపల్లి మరియు ఇల్లందు మండలలో భూ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, తాసిల్దారులు తమ పరిధిలో ఏ ప్రాంతాల్లో ఎక్కువగా సెల్ ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై నివేదికలు అందించాలని ఆదేశించారు. ఇల్లందు మండలం మామిడి గుండాలలో మరియు లక్ష్మీదేవి పల్లి రేగళ్లలో భూ సమస్యలపై తగిన నివేదికలు అందించాలని తాసిల్దారులను ఆదేశించారు. జిల్లాలో పోడు పట్టాలు మంజూరు అయ్యి పాస్ పుస్తకాలు పొందని గిరిజన రైతులను ఐటీడీఏ అధికారుల సమన్వయంతో గుర్తించి, ఆ జాబితాను జిల్లా అటవీ శాఖ అధికారి సూచనలతో పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయటం ద్వారా పేద గిరిజన రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆ దిశగా నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎన్ని పూర్తి అయి లబ్ధిదారులకు మంజూరు అయినప్పటికీ ధ్రువపత్రాలు జారీ చేయనవి మరియు పూర్తి అయి లబ్ధిదారుల ఎంపిక జరగని ఇళ్ల వివరాలు. ఏఏ మండలాల్లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందుబాటులో ఉన్నవి తదితర వివరాలను నివేదికలు రూపొందించాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు సూచించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు అనువైన ప్రదేశాలు కొత్తగూడెం మండలంలో టేకులపల్లి లో మరియు భద్రాచలం పరిధిలో దుమ్ముగూడెం లేదా చర్ల లో స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో గుర్తించి తగిన నివేదికలు అందించాలని భద్రాచలం మరియు కొత్తగూడెం ఆర్డీవో లను ఆదేశించారు. బూర్గంపాడు మండలంలో బూర్గంపాడు గ్రామంలో అంబేద్కర్ నగర్ కాలనీ వరద ప్రభావిత ప్రాంతం పునరావసం కల్పించేందుకు బూర్గంపాడు లో అనువైన ప్రదేశం గుర్తించాలని తాసిల్దారును ఆదేశించారు.

# అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ దృష్టి సారించాలి

**గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి**
**బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



దేవరకద్ర, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మదనాపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్ మరియు విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ మధ్యనే డైట్ మరియు కాస్మొటిక్ ఛార్జీలు 40% పెంచిందన్నారు.ఓ వైపు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే... కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ని కోరారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారంలో ఒకరోజు గురుకుల,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే నిద్రించే కార్యక్రమం చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు, అంజన్న యాదవ్, గంధం నాగరాజు, శివ నాయక్, రాఘవేందర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, శివశంకర్, గౌతమ్ శంకర్, శ్రీనివాస్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులాల అభ్యున్నతికి పాటుబడ్డ మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

**ఎంఎల్ఏ మేఘా రెడ్డి.**



వనపర్తి, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే గారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఆయాన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయకర్త నందిమల్ల చంద్రమౌళి, జెడ్పిటిసిలు మార్చే ఎంపీపిలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మైనార్టీ నాయకులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, నవంబర్ 28 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని, లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్నీ అందించాలని అన్నారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు పరిశుభ్రతను పాటించాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుతోనే అభివృద్ధి, సమాజంలో గౌరవమని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సామాన్య శాస్త్రం పాఠాలను కలెక్టర్ పిల్లలకు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# మళ్లీ గులాబీ గూటికి ఆరూరి రమేష్

వరంగల్: బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోంది. అరూరి తిరిగి బీఆర్ఎస్ బాట పడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీ కార్యక్రమాల్లో ఆయన పెద్దగా పాలుపంచుకోకపోవడం ఈ ప్రచారానికి ఊతం ఇస్తున్నాయి. దాదాపు పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగి, ఎంపీ ఎలక్షన్స్ కు ముందు బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ యూటర్న్ తీసుకోబోతున్నారా? కాషాయ కండువా వదిలి మళ్లీ కారు ఎక్కనున్నారా? వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పుడు ఇదే చర్చ జోరుగా నడుస్తోంది. బీజేపీ నుంచి లోక్ సభ బరిలో నిలిచిన ఆయన.. ఆ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కడా సరిగా కనిపించకపోవడం, పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాలుపంచుకోకపోవడం ఆయన పార్టీ మారబోతున్నారనే ప్రచారానికి కారణం అయ్యాయి. దీంతో మళ్లీ ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకోబోతున్నారనే చర్చకు దారితీశాయి. అధికారికంగా అరూరి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోయినా స్థానిక సంస్థల ఎన్నికలకు కాస్త అటుఇటుగా ఆయన పార్టీ మారడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఇదే విషయం గురించి ఆయన తన సన్నిహితులతో చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అరూరి రమేష్ 2009 ఎలక్షన్స్ టైమ్ లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తరువాత తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిగా 2014 లో పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కొండేటి శ్రీధర్ పై దాదాపు 86 వేల ఓట్లకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఆ తరువాత 2018 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పగిడిపాటి దేవయ్యపై 99 వేలకు పైగా ఓట్లు సాధించి బంపర్ మెజారిటీతో గెలుపొందారు. ఇలా రెండు సార్లు రికార్డు మెజారిటీతో విజయం సాధించిన ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో లక్షకు పైగా మెజారిటీ సాధిస్తాననే ధీమాతో బరిలో నిలిచారు. కానీ వ్యక్తిగతంగా ఆయన క్యాడర్ పై ఉన్న వ్యతిరేకతతో పాటు కాంగ్రెస్ కు వచ్చిన హైప్ తో ఆయన చిత్తుగా ఓటమి పాలయ్యారు. దాదాపు 19,458 ఓట్ల తేడాతో అరూరి రమేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓటమి చవి చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత అరూరి రమేశ్ తన వ్యూహం మార్చుకున్నారు. ఎలాగైనా పవర్ లో ఉండాలనే ఉద్దేశంతో ఎంపీగా పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. కానీ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే లాభం లేదనే ఉద్దేశంతో నాటకీయ పరిణామాల నడుమ బీజేపీ లో చేరారు. అనుకున్నట్టుగానే బీజేపీ నుంచి ఎంపీ టికెట్ తెచ్చుకుని వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ప్రధానిగా మోదీకి ఉన్న క్రేజ్, క్షేత్రస్థాయిలో బీజేపీకి పెరిగిన ఓటు బ్యాంక్ తో ఎంపీగా గెలుపు తనదేనని భావించారు. కానీ పార్టీ మారినా క్షేత్రస్థాయిలో ఆయనతో పాటు ఆయన అనుచరులపై ఉన్న వ్యతిరేకత, అసెంబ్లీ ఎన్నికలతో కాంగ్రెస్ కు పెరిగిన బలం వల్ల ఆయన లోక్ సభ ఎన్నికల్లో కూడా ఓటమి చెందారు. వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్య గెలవగా.. ఆయన రెండో స్థానానికి పరిమితం అయ్యారు. లోక్ సభ ఎన్నికల తర్వాత అరూరి కొంతకాలం పార్టీ జిల్లా నేతలు, కార్యకర్తలతో టచ్ లోనే ఉన్నారు. ఈ మధ్య కాలంలో మాత్రం పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరం ఉంటున్నట్టు తెలిసింది. మహారాష్ట్ర ఎన్నికల్లో పార్టీ హై కమాండ్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అక్కడ పని చేసిన ఆయన.. జిల్లాలో మాత్రం బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్టు టాక్ నడుస్తోంది. పార్టీ కార్యక్రమాల గురించి ఆయనకు సమాచారం ఇచ్చినా అంటిముట్టనట్టే ఉంటున్నట్టు పార్టీ నేతల్లోనే చర్చ జరుగుతోంది. వివిధ సందర్భాల్లో పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మారెడ్డి, గంట రవి నిర్వహించిన కార్యక్రమా లు, మీడియా సమావేశాలకు సమాచారం ఇచ్చినా ఆయన సరిగా స్పందించడం లేదనే ప్రచారం జరుగుతోంది. అరూరికి సమాచారం ఇచ్చినా ఆయన మాత్రం ఏ కార్యక్రమానికి హాజరవడం లేదని ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు చెబుతుండటం గమనార్హం. కారణాలు ఏవైనా అరూరి రమేష్ యూ టర్న్ తీసుకోబోతున్నారనే చర్చ నియోజకవర్గంలో జోరుగా నడుస్తోంది. పంచాయతీ ఎన్నికలకు కాస్త అటుఇటుగా ఆయన గులాబీ కండువా కప్పుకుంటారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ మళ్లీ యాక్టివ్ గా అడుగులు వేస్తుండటం, వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇంతవరకు బీఆర్ఎస్ నేతలెవరూ ఆయన స్థానాన్ని భర్తీ చేయకపోవడంతో అరూరి కారు పార్టీ వైపు ఆలోచిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇదిలాఉంటే మహారాష్ట్ర ఎన్నికల తరువాత వరంగల్ కు వచ్చి శుభకార్యాలు, సంతాప కార్యక్రమాలకు హాజరవుతున్న ఆయన పార్టీతో సంబంధం లేకుండా తన వ్యక్తిగత క్యాడర్ ను బలోపేతం చేసుకుంటున్నారనే టాక్ నడుస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగినా ఇబ్బందులు తలెత్తకుండా అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నట్టు తెల్సింది. కాగా ఆయన పార్టీ మారే వ్యవహారం అంతా తూచ్ అని కొందరు కొట్టిపారేస్తున్నా.. పంచాయతీ ఎలక్షన్స్ కు రిజల్ట్స్ ను బట్టి ఆయన బీఆర్ఎస్ వైపు అడుగులు వేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగు తోంది. ఇదివరకు ఆయన బీఆర్ఎస్ నుంచి బీజేపీ లోకి చేరుతున్న సమయంలో కూడా ఇలాగే ప్రచారం జరగగా.. పార్టీ మారే విషయాన్ని ఆయన పలుమార్లు ఖండించారు. తాను పార్టీ మారబోయేది లేదంటూ ప్రెస్ మీట్ లు పెట్టి మరీ చెప్పుకొచ్చారు. కానీ చివరకు నాటకీయ పరిణామాల నడుమ ఆయన ఊహించినట్టుగానే బీజేపీ కండువా కప్పుకున్నారు. ఇప్పుడు కూడా అరూరి రమేష్ విషయంలో అదే జరుగుతుందనే టాక్ నడుస్తుండగా..ఎవరి వాదన నిజమవుతుందో చూడాలి.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.

## వరంగల్ డి ఎం హెచ్ ఓ.బి.సాంబశివరావు.

వరంగల్ ప్రతినిధి: మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యులు నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి మన్ననలను పొందాలని వరంగల్ జిల్లా డీఎంహెచ్ఓ డి సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లాలోని ఖానాపురం చెన్నారావుపేట మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు అనంతరం వారికి తగు విధమైన సూచనలు అందించారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలన్నారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని తెలిపారురు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ చంద్ర, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సరోజ ,పల్లె దావకాన డాక్టర్లు ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్....

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీల మధ్య రోజు రోజుకు పొలిటికల్ వార్ తీవ్రమవుతోంది. రెండు పార్టీలకు చెందిన నేతలు మాటల యుద్ధానికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి పాలనపైన, ఇచ్చిన హామీల అమలు, హైడ్రా పేరుతో అక్రమ కట్టడాల కూల్చివేత, ఇళ్లు కూలిన బాధితుల విషయాలు, లగచర్ల అల్లర్ల ఘటన వంటి అంశాలపై ఇప్పటికే బీఆర్ఎస్ దూకుడుగా వెళుతోంది. మరో వైపు రేవంత్ రెడ్డి సైతం బీఆర్ఎస్ మాటల దాడికి ప్రతి దాడి చేస్తూనే ఉన్నారు. అయితే ఇక ఇప్పుడు మళ్లీ ఆపరేషన్ ఆకర్ష్ కు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుందా అన్న చర్చ సాగుతోంది. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ ఇప్పటి దాకా పక్కన పెట్టిన ఆపరేషన్ ఆకర్ష్ కు పదును పెట్టనుందా అన్న చర్చ సాగుతోంది. కేసు పూర్వాపల్లోకి వెళితే.. తెలంగాణలో జరిగిన శాసన సభ ఎన్నికల తర్వాత గులాబీ పార్టీ బీఫాం అందుకుని గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ లు కాంగ్రెస్ లో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేకానంద రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఫిరాయింపుపై సుప్రింకోర్టు మార్గదర్శకాలను స్పీకర్ అమలు చేయడం లేదని ఆ పిటిషన్ లో పిటీషనర్లు పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ నాలుగు వారాల్లో చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. దీంతో అసెంబ్లీ కార్యదర్శి హైకోర్టుడివిజన్ బెంచ్ ను ఆశ్రయించడం జరిగింది. అయితే దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ ఇరువర్గాల వాదన విన్న తర్వాత తన తీర్పును ప్రకటించింది. రీజనబుల్ టైంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ల ఫిరాయింపు పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని తన తీర్పులో పేర్కొంది. అంటే స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు స్పష్టంగా ఎలాంటి గడువు విధించకపో వడం తో ఇక ఇప్పుడు ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై తుది నిర్ణయం స్పీకర్ ఎప్పుడు తీసుకుంటారన్న స్పష్టత లేదు. ఇప్పటి వరకు హైకోర్టు నిర్ణయం పైవేచి చూసిన కాంగ్రెస్ పార్టీ ఇక ఇప్పుడు ఆపరేషన్ ఆకర్షక్ కు తెర లేపుతుందన్న వాదనలు వినవస్తున్నాయి. తన ఢిల్లీ పర్యటన లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా కుటుంబ సభ్యుల వివాహ వేడుకలకు హజరయ్యేందుకే అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే కాంగ్రెస్ హై కమాండ్ తోను ముఖ్యమైన విషయాలు చర్చించే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అందులో మంత్రి వర్గ విస్తరణ ఒకటి కాగా, మరో అంశం ఆపరేషన్ ఆకర్ష్. దీనికి కాంగ్రెస్ హై కమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకునే దిశగా చర్యలు ఉంటాయని కాంగ్రెస్ సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలోనే పలువురు మంత్రులు 20–25 మంది గులాబీ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని, వాళ్లు వస్తే ఇక బీఆర్ఎస్ లో మిగిలేది కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు సహా మరో ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే అని చెప్పిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ హైకమాండ్ తో ఈ తాజా పరిణామాలన్నీ చర్చించే అవకాశం ఉందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ దూకుడు తగ్గించేందుకు శీతాకాల అసెంబ్లీ సమావేశాల ముందే కొద్ది మందిని పార్టీలో చేర్చుకోవాలా లేక జీహెచ్ఎంసీ ఎన్నికల ముందా అన్న చర్చ జరుగుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు టార్గెట్ గా ఆపరేషన్ ఆకర్ష్ జరుగుతుందని చెబుతున్నారు. శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ రూరల్ లో కాంగ్రెస్ కు ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యేలు ఉన్నారు. కాని గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ చతికిల పడింది. కంటోన్మెంట్ కు జరిగిన ఉపఎన్నికల్లో మాత్రమే కాంగ్రెస్ ఒక్క స్థానంలో గెలిచింది. దీంతో గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి నజర్ పెట్టారు. అయితే గ్రేటర్ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాసం ఉండటంతో శీతాకాల సమావేశాల ముందే ఈ ప్రక్రియ ఉండవచ్చన్న వార్తలు వస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటయి దాదాపు ఏడాది కావొస్తోంది. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి ముఖ్యమంత్రితో కలిపి 18 మందితో మంత్రి మండలి ఏర్పడాల్సి ఉంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి సహా 12 మంది మాత్రమే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏడాది నుండి 12 మందితోనే రేవంత్ సర్కార్ పాలన సాగిస్తోంది. మరో ఆరుగురు మంత్రులుగా ఎంపిక కావాల్సి ఉంది. అయితే ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా ఆరు మంత్రి పదవులు ఉద్దేశపూర్వకంగానే అలా అట్టిపెట్టినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే పార్టీలో చేరిన ఒకరిద్దరు సీనియర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానం చేసినట్లు ఆ ఎమ్మెల్యేలు తమ సన్నిహితుల వద్ద చెప్పుకుంటున్నారు. మరికొందరు పార్టీలోకి రావాలంటే మంత్రి పదవుల తాయిలం చూపించాల్సిన అవసరం ఉంది. అందుకోసమే పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణ చేయకుండా ఆగారని అటు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపాలంటే జీహెచ్ఎంసీ పరిధిలో మరి కొందరు సీనియర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను పార్టీలో చేర్చుకునే వ్యూహంతో రేవంత్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. అవసరం అయితే వారికి మంత్రి పదవులు కట్టబెట్టి జీహెచ్ఎంసీ పీఠం కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్నట్లు కాంగ్రెస్ సీనియర్లు చెబుతున్నారు. అదే నిజమయితే త్వరలోనే గ్రేటర్ పరిధిలోని మాజీ మంత్రులు తిరిగి మంత్రి పదవులు దక్కించుకోవడం ఖాయం. ఏది ఏమైనా అటు జీహెచ్ఎంసీ ఎన్నికలు కావచ్చు. మరో వైపు పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కావచ్చు ఆపరేన్ ఆకర్ష్ కు గేట్లు తీసిందనే చెప్పాలి. మరో వైపు బీఆర్ఎస్ దూకుడు తగ్గించేందుకు కూడా ఈ అస్త్రాన్ని రేవంత్ రెడ్డి ఉపయోగించే అవకాశం ఉంది. అదే అయితే రానున్న రోజుల్లో తమ ఎమ్మెల్యేలను బీఆర్ ఎస్ చీఫ్ కేసీఆర్ ఎలా నిలువరిస్తారో వేచి చూడాలి.

# బోధనపై దృష్టి సారించాలి..



- అప్రమత్తంగా పదోతరగతి ఎన్రోల్మెంట్ చేయాలి..
- ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపొందించాలి..
- ఎంఈవో ప్రసాదరావు

అశ్వారావుపేట: నూతనంగా విధుల్లో చేరిన కొత్త ఉపాధ్యాయులు బోధన పై దృష్టి సారించాలని, ఏ రోజుకారోజు విద్యార్థులచే వర్క్ బుక్స్ రాయించి, పిల్లల్లో పఠనాసక్తి, దస్తూరి పై ఆసక్తి పెంచేలా నూతన ఉపాధ్యాయులు పనితనం ఉండాలని ఎంఈవో ప్రసాదరావు అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరా చారి ఆదేశాలు మేరకు బుధవారం ప్రధానోపాధ్యాయులు,నూతన ఉపాధ్యాయుల సంయుక్త సమావేశాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదో తరగతి విద్యార్థుల ఎన్రోల్మెంట్ అప్రమత్తంగా నిర్వహించాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట (బాలురు), అశ్వారావుపేట (బాలికలు), అచ్యుతాపురం, మామిళ్ళవారిగూడెం, నారాయణపురం, గుమ్మడవల్లి కాంప్లెక్స్ హెచ్.ఎం లు హరిత, వెంకయ్య, షాహీ నా బేగం, పద్మావతి, వీరేశ్వరరావులు పాల్గొన్నారు.

# మూసీలో పరిశ్రమల వ్యర్థాలు

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవంపై ప్రభుత్వం.. మరీ ముఖ్యంగా సీఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. మూసీకి పూర్వ వైభవం తీసుకొస్తామని చెబుతున్నారు. అందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయనున్నారు. ఈ నేపథ్యంలో.. మూసీలో రసాయన పరిశ్రమల వ్యర్థాలను డంప్ చేయడం కలకలం సృష్టిస్తోంది. హైదరాబాద్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూఘాట్ వద్ద సోమవారం రాత్రి సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఓ లారీ డ్రైవర్ రసాయన పరిశ్రమల వ్యర్థాలను మూసీ నదిలో వేయడానికి ప్రయత్నించాడు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మూసీ పునరుద్ధరణ కార్యక్రమం చేపడుతోంది. ఈ నేపథ్యంలో రసాయన వ్యర్థాలను మూసీలో డంప్ చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. లారీ డ్రైవర్ పారిశ్రామిక వ్యర్థాలతో బాపూ ఘాట్ వద్దకు చేరుకున్నాడు. అప్పటికే కలుషితమైన వ్యర్థాలను ఆఫ్‌లోడ్ చేయడానికి సిద్ధమయ్యాడు. అప్రమత్తమైన స్థానికులు అడ్డుకున్నారు. డ్రైవర్‌ను నిలదీశారు. అప్పటికే పోలీసులకు సమాచారం వెళ్లింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలోపే డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోయాడు. ఇలాంటి పనులు మూసీ నదిని పునరుజ్జీవింప జేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బలహీనపరుస్తాయని.. స్థానికులు చెబుతున్నారు. పర్యావరణం, ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇలాంటి అక్రమ డంపింగ్‌కు ప్రయత్నించడం ఇదే మొదటిసారి కాదని అక్కడి ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వం ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనం యజమానిని గుర్తించి పారిశ్రామిక వ్యర్థాలపై కూపీ లాగాలని ప్రయత్నిస్తున్నారు. మూసీలో మొదట దశలో బాపూఘాట్ నుంచి ఎగువకు 21 కి.మీ మేర ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన 5 కన్సల్టెన్సీ సంస్థల కన్సార్షియం మూసీ పునరుజ్జీవం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను రూపొందిస్తోందన్నారు. ఈ పనిని రూ.141 కోట్లతో అప్పగించినట్లు వెల్లడించారు. డిజైన్, డ్రాయింగులు, నిర్మాణాలు ఇలా అన్నీ కన్సల్టెన్సీ సంస్థలే తయారు చేస్తాయని చెప్పారు. పునరుజ్జీవం ఫస్ట్ ఫేజ్‌లో బాపూఘాట్ నుంచి ఎగువ భాగంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి ఇటీవల వివరించారు. జంట నగరాల నీటి అవసరాలు తీర్చే ఉస్మాన్‌సాగర్ నుంచి 11.5 కి.మీ. దూరం, హిమాయత్‌సాగర్ నుంచి 9.5 కి.మీ.దూరం మంచి నీరు ప్రవహించి బాపూఘాట్ వద్ద కలుస్తాయని చెప్పారు. అ ప్రాంతంలో ప్రపంచంలోనే ఎత్తయిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

# బాల్య వివాహాల నుండి విముక్తికై అవగాహన సదస్సు

కరీంనగర్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల సుభాష్ నగర్ లో అవగాహన సదస్సు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల, సైబర్ నేరాలు మరియు వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు బాల్యవివాహాలను నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఒకవేళ బాల్యవివాహాల గురించి సమాచారం అందించవలసిందిగా కోరారు, బాల్యవివాహాలను అరికట్టడానికి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగరంలోని వృద్ధుల, వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హోమ్ ను సందర్శించారు, ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో మరియు స్వాధార్ హోమ్ లో పండ్ల పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పాటు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, వృద్ధాశ్రమము, స్వాధార్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కార్‌కు రిటైర్మెంట్ టెన్షన్..

## – మూడేళ్ల తర్వాత భారీగా రిటైర్ కానున్న ఉద్యోగులు

హైదరాబాద్: తెలంగాణ సర్కార్‌ను ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ టెన్షన్ పెడుతోంది. బీఆర్ఎస్ సర్కార్ చేసిన చిన్న పొరపాటు.. కాంగ్రెస్ సర్కార్‌కు గుదిబండలా మారింది. రిటైర్ అయ్యే ఉద్యోగులకు సెటిల్మెంట్ తలనొప్పిగా మారింది.

తెలంగాణలో పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంది. పాలనలో అభివృద్ధితోపాటు.. ఓట్ల కోసం తీసుకున్న కొన్ని నిర్ణయాలు.. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్‌కు గుదిబండలా మారాయి. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. దీంతో మూడేళ్లు రాష్ట్రంలో ఉద్యోగ విరమణలు నిలిచిపోయాయి. ఈ ఏడాది జూన్ నుంచే ఉద్యోగ విరమణలు మొదలయ్యాయి. రిటైర్ అయ్యే ఉద్యోగులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పుడు రేవంత్ సర్కార్‌కు భారంగా మారాయి. ఇప్పటికే ఆరు గ్యారంటీల అమలు, గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పుకు వడ్డీలు చెల్లించడానికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిపోవడం లేదు. ఇలాంటి పరిస్థితిలో కొత్త ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. వారికి వేతనాలు చెల్లింపుతోపాటు.. మరో సమస్య ఉద్యోగుల రిటైర్మెంట్ తలనొప్పిగా మారింది. ఈ ఏడాది చివరి వరకు 8 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ కానున్నారు. వచ్చే ఐదేళ్లలో 44 వేల మంది ఉద్యోగులు రిటైర్ అవుతారని అంచనా. వీరందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మంట్ బెనిఫిట్స్ చెల్లించాలి. అయితే వారికి రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు బెనిఫిట్ ఇవ్వాలి. వాటిని చెల్లించడం ఎలా అన్నది కలవరపెడుతోంది. ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వం నుంచి చెల్లించే బెనిఫిట్స్ చాలా ఉంటాయి. వారికి బేసిక్‌పేకు అనుగుణంగా హెచార్ఏ, సీసీఏ, డీఏలు కలుపుకుని మొత్తం వేతనానికి పది రెట్లు లీవ్ శాలరీ రూపంలో ఇవ్వాల్సి ఉందుంది. ఈ లీవ్ శాలరీ మొత్తంలో ఒక్కో ఉద్యోగికి సగటున రూ.8 లక్షల వరకు ఇవ్వాల్సి ఉంటుంది. ఇక గ్రాట్యుటీ కింద రూ.12 లక్షలు, కమ్యూటేషన్ రూపంలో మరో రూ.20 లక్షలు చెల్లించాలి. వేతనం నుంచి నెలనెలా దాచుకున్న పీఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్, సరెండర్ లీవులు కలుపుకుని ఒక్కో ఉద్యోగికి సగటున రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగుల రిటైర్మెంట్ కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. 2025 డిసెంబర్ నాటికి 10 వేల మంది రిటైర్ కానున్నారు. 2026, 2027లోనూ పది వేల మంది చొప్పున రిటైర్ అయ్యే అవకాశం ఉంది. 2028లో 8 వేల మంది రటైర్ అవుతారు. వీరికి బెనిఫిట్స్ చెల్లించడానికి ఏటా రూ.5 వేల కోటుల అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే నెలకు రూ.400 కోట్లు కేటాయించాలి. ఇవి వేతనాలకు అదనం. ఈ ఏడాది ఇప్పటికే రిటైర్ అయినవారితోపాటు డిసెంబర్ నాటికి రిటైర్ అయ్యే వారికి రూ.3,200 కోట్లు అవసమని అంచనా. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచేందుకు 2021లో కీలక నిర్ణయం తీసుకుంది. రిటైర్‌మెంట్ ఏజ్‌ను 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పనెంచింది. దీంతో 2024 మార్చి 31 వరకు ఉద్యోగ విరమణలు ఆగిపోయాయి. ఆ తర్వాత నుంచే రిటైర్ అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ సర్కార్‌కు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. కానీ ఇప్పుడు ఆ భారమంతా కాంగ్రెస్ సర్కార్‌పై పడుతోంది. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్ కోసం ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో రూ.20 వేల కోట్లు సమకూర్చుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఉద్యోగులకు సంబందించిన 4 డీఏలు పెండింగ్లో ఉన్నాయి. కేసీఆర్ సర్కార్ ఉద్యోగుల జీవితబీమా ఫండ్‌ను వాడుకుంది. అది కూడా ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ చెల్లించాలి. ఇవి సర్కార్‌కు తలకు మించిన భారంగా మారింది. తెలంగాణ సర్కార్, భారం తగ్గించుకునేందుకు రిటైర్‌మెంట్ వయసును మరో ఏడాది పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లుగా ఉంది. తెలంగాణలో 61 ఏళ్లు ఉంది. ఏపీ తరహాలో తెలంగాణలోనూ రిటైర్మెంట్ వయసు మరో ఏడాది పెంచితే ఆర్థిక భారం తగ్గుతుందని రేవంత్ సర్కార్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇలా చేస్తే భారం తగ్గుతుందా.. ఎంత తగ్గుతుంది.. అని వివరాలు సేకరిస్తోందని సమాచారం. ఏజ్ పెంచని పక్షంలో రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను బాండ్స్ రూపంలో ఇవ్వాలనే ఆలోచన కూడా ఉందని తెలుస్తోంది.

# మళ్లీ ఆ ఫ్రాంచైజీల చెంతకే..

**- ఐపిఎల్-2025 వేలంలో ఆ ఐదుగురు ఆటగాళ్లు..**




జెడ్డా: సౌదీ అరేబియా వేదికగా 24, 25 తేదీల్లో జరిగిన వేలంలో ఐదుగురు ఆటగాళ్లు మళ్లీ పాత ఫ్రాంచైజీల చెంతకు చేరారు. వీరిలో రవిచంద్రన్ అశ్విన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రెంట్ బౌల్ట్, జోఫ్రా ఆర్చర్, దేవదత్ పడిక్కల్ తదితరులు ఉన్నారు. అరంగేట్రం సీజన్‌లలో వీరు ఆ ఫ్రాంచైజీల తరఫున ఆడినా.. ఆ తర్వాత వివిధ ఫ్రాంచైజీల చెంతకు చేరారు. 2025 ఐపిఎల్ సీజన్ కోసం జరిగిన వేలంలో వీరిని మళ్లీ పాత ఫ్రాంచైజీలు తమ చెంతకే చేర్చుకున్నాయి.

రవిచంద్రన్ అశ్విన్ (చెన్నై సూపర్‌కింగ్స్): 2025 వేలంలో రవిచంద్రన్ అశ్విన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ. 9.75కోట్లకు కొనుగోలు చేసింది. అశ్విన్ 2009లో ధోనీ సారథ్యవంలో చెన్నై తరఫున ఐపిఎల్‌లో అరంగేట్రం చేశాడు. అరంగేట్రం సీజన్‌లో అశ్విన్ కేవలం 2మ్యాచుల్లో మాత్రమే ఆడాడు. ఆ తర్వాత 2015వరకు చెన్నై ఫ్రాంచైజీలోనే కొనసాగాడు. ఆ ఫ్రాంచైజీ 2010, 2011లో టైటిళ్లను చేజిక్కించుకున్న జట్టులో అశ్విన్ ఓ ఆటగాడు. 2015 తర్వాత పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్తాన్ రాయల్స్ తరఫున ఆడిన అశ్విన్.. మళ్లీ 2025వేలంలో చెన్నై సూపర్‌కింగ్స్ కొనుగోలు చేసింది.

గ్లెన్ మ్యాక్స్‌వెల్(పంజాబ్ కింగ్స్) : ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ తిరిగి పంజాబ్ కింగ్స్ చెంతకు చేరాడు. 2020 తర్వాత పంజాబ్ కింగ్స్‌కు %+శ్రీవఅఅ వీఖఇషవశ్రీశ్రీ%దూరవైన మ్యాక్స్‌వెల్.. నాలుగేళ్ల తర్వాత మళ్లీ జట్టుతో కలిసాడు. 2014 నుంచి 2017వరకు పంజాబ్ కింగ్స్ తరఫున ఆడిన మ్యాక్స్‌వెల్.. 2014 సీజన్‌లో 187.75 స్ట్రయిక్‌రేట్‌తో ఏకంగా 552పరుగులు చేశాడు. గత నాలుగేళ్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన మ్యాక్స్‌వెల్.. 2025 సీజన్‌కోసం జరిగిన వేలంలో రూ. 4.20కోట్లకు మళ్లీ పంజాబ్ కింగ్స్ వేలంలో కొనుగోలు చేసింది.

ట్రెంట్ బౌల్ట్ (ముంబయి ఇండియన్స్): న్యూజిలాండ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ మళ్లీ ముంబయి ఇండియన్స్ దక్కించుకుంది. 2020వరకు ముంబయి ఇండియన్స్‌కు ఆడిన బౌల్ట్.. 2021 సీజన్ నుంచి 2024 వరకు రాజస్థాన్ రాయల్స్‌కు ఆడాడు. 2020 సీజన్‌లో 15మ్యాచుల్లో 25వికెట్లు తీసిన బౌల్ట్.. ముంబయి జట్టు టైటిల్ చేజిక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. 2025 సీజన్‌కోసం జరిగిన వేలంలో బౌల్ట్‌ను ముంబయి ఇండియన్స్ రూ. 12.50కోట్లకు దక్కించుకుంది. జస్ప్రీత్ బుమ్రాతో కలిసి రాబోయే సీజన్‌లో అతడు పేస్ భారాన్ని మోయనున్నాడు.

జోఫ్రా ఆర్చర్ (రాజస్తాన్ రాయల్స్): ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తిరిగి రాజస్థాన్ రాయల్స్ వేలంలో దక్కించుకుంది. 2018 నుంచి 2020వరకు రాజస్తాన్ తరఫున ఆడిన ఆర్చర్.. మూడు సీజన్లలో కలిపి మొత్తం 46వికెట్లు పడగొట్టాడు. 2020 సీజన్ ఒక్కదానిలోనే ఆర్చర్ 14 మ్యాచుల్లో 20వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 2021, 22 సీజన్‌లలో గాయం కారణంగా ఐపిఎల్‌కు దూరం కాగా.. 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు ఆడాడు. ఐదు మ్యాచుల్లో ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. ఆ తర్వాత ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు. తాజా వేలంలో రాజస్తాన్ రాయల్స్ రూ. 12.50కోట్లకు తిరిగి కొనుగోలు చేసింది.

దేవదత్ పడిక్కల్ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) : ఎడమచేతి వాటం స్టార్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను ఈసారి వేలంలో రూ. 2కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. 2020 సీజన్‌లో బెంగళూరు తరఫున ఆడిన పడిక్కల్ 473పరుగులు చేసి రాణించాడు. 2021లో ఒక సెంచరీతో కదం తొక్కాడు. ఆ తర్వాత 2022, 2023 సీజన్‌లలో రాజస్తాన్ రాయల్స్‌కు, 2024లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆడిన పడిక్కల్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. గత సీజన్‌లో ఏడు మ్యాచుల్లో కేవలం 38పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. దీంతో బెంగళూరు ఫ్రాంచైజీ మరోసారి అతడి ప్రదర్శనను ఆధారంగా తీసుకొని తిరిగి వేలంలో కొనుగోలు చేసింది.

# 'నాడా' బ్యాన్ పై బజరంగ్ పూనియా సంచలన వ్యాఖ్యలు

**బీజేపీలో చేరితే ఏ నిషేధమూ ఉండదన్న రెజ్లర్**
**ప్రభుత్వం తమను టార్గెట్ చేసిందని ఆరోపణ**
**తాను తలవంచబోనని, పోరాటం ఆపబోనని స్పష్టం చేసిన పూనియా**




ప్రముఖ రెజ్లర్, ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పూనియాపై నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నాలుగేళ్ల పాటు బ్యాన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ నిషేధంపై పూనియా తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం తనతో పాటు మరికొందరు రెజ్లర్లను టార్గెట్ చేసి, అధికారుల ద్వారా వేధిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తమ గొంతు నొక్కాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది కానీ తాను తలవంచబోనని స్పష్టం చేశారు. ఇప్పటికిప్పుడు బీజేపీలో చేరితే తనపై ఎలాంటి కేసులు, నిషేధాలు ఉండవని చెప్పారు.

వేధింపులకు గురైన మహిళలకు, అన్నదాతల పోరాటానికి మద్దతుగా నిలిచిన నాటి నుంచే ప్రభుత్వం తమను టార్గెట్ చేసిందన్నారు. డోప్ టెస్ట్ కోసం నమూనాలు ఇవ్వడానికి నిరాకరించారనే ఆరోపణలపై పూనియా సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. 2023 డిసెంబర్ లో డోప్ టెస్ట్ నమూనాల కోసం ఓ బృందం తన నివాసానికి వచ్చిందన్నారు. అయితే, వాళ్లు తీసుకువచ్చిన టెస్టింగ్ కిట్స్ అప్పటికే ఎక్స్ పైరీ అయిపోయాయని చెప్పారు.

ఈ విషయాన్ని ఆ రోజే తాను వీడియోలో చూపించానని, సోషల్ మీడియాలో పోస్ట్ చేశానని పూనియా వివరించారు. వచ్చిన వారి దగ్గర ఐడీ కార్డ్స్ లేవన్నారు. ఆ సమయంలో తాను ఓ పోటీలో ఉన్నానని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం ఓ టోర్నమెంట్ జరుగుతుండగా ఏ ఆటగాడి వద్దా నమూనాలు స్వీకరించడం కుదరదని, అదే విషయాన్ని వారికి చెప్పి తన మ్యాచ్ పూర్తయ్యాక వేరే కిట్స్ తీసుకుని రమ్మన్నానని పూనియా వివరించారు. నాడా తనపై విధించిన బ్యాన్ పై చట్టపరంగా పోరాడతానని, ఎవరికీ తలవంచబోనని బజరంగ్ పూనియా చెప్పారు.

# భారత జట్టు పాక్ రాకుంటే తర్వాత జరిగేదేంటో స్పష్టంగా చెప్పేసిన పీసీబీ

**- పాక్‌లో జరిగే ఐసీసీ టోర్నీల్లో భారత్ ఆడకపోవడం ఆమోదయోగ్యం కాదన్న పీసీబీ చీఫ్ నక్వీ**
**- తాము భారత్‌లో పర్యటిస్తున్నప్పుడు మీరెందుకు రారని ప్రశ్న**
**- భారత జట్టు పాక్ రాకుంటే తాము కూడా భారత్ రాబోమని తెగేసి చెప్పిన నక్వీ**




చాంపియన్స్ ట్రోఫీ విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) చీఫ్ మోసిన్ నక్వీ భారత్‌పై మరోమారు విమర్శలు చేశారు. ఈ ఉదయం మీడియాతో మాట్లాడుతూ పాకిస్థాన్‌లో జరిగే ఐసీసీ టోర్నీల్లో భారత్ ఆడకపోవడం ఆమోదయోగ్యం కాదన్నారు. 2023 వన్డే ప్రపంచకప్ కోసం పాక్ జట్టు భారత్‌లో పర్యటించినప్పటికీ భారత్ మాత్రం నిరాకరించడం తగదన్నారు.

చాంపియన్స్ ట్రోఫీ గురించి మాట్లాడుతూ పాకిస్థాన్ క్రికెట్‌కు ఏది మంచిదైతే అదే చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఐసీసీ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నామని, మొత్తం టోర్నీని పాక్‌లో నిర్వహించాలని కోరుకుంటున్నామని, ఈ విషయంలో పూర్తి స్పష్టతతో ఉన్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని ఐసీసీతో స్పష్టంగా చెప్పామని, తర్వాత ఏం జరిగేది చెప్తామని పేర్కొన్నారు.

భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించబోదన్న విషయంపై బీసీసీఐ నుంచి తమకు ఎలాంటి లిఖితపూర్వక సమాచారం లేదని వివరించారు. ఇండియా కనుక పాక్‌లో పర్యటించకుంటే.. పాకిస్థాన్ కూడా ఇండియాలో ఆడబోదని, ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉన్నట్టు నక్వీ చెప్పుకొచ్చారు.

# డింగ్‌కు గుకేశ్ ఝలక్

**మూడోరౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ ఓటమి**



సింగపూర్: ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మూడోరౌండ్‌లో గుకేశ్ విజయం సాధించాడు. బుధవారం జరిగిన మూడోరౌండ్ గేమ్‌లో గుకేశ్ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించాడు. తెల్లపావులతో మూడోరౌండ్‌లో ఆడిన గుకేశ్ 37ఎత్తుల తర్వాత విజయం సాధించాడు. సోమవారం జరిగిన తొలిరౌండ్‌లో తెల్లపావులతో ఆడిన గుకేశ్ ఓటమిపాలవ్వగా.. మూడోరౌండ్‌లో తెల్లపావులతో ఆడి గుకేశ్‌ను చిత్తుచేయడం విశేషం. తొలిరౌండ్‌లో ఫ్రెంచ్ గేమ్‌ను ఎంచుకున్న గుకేశ్.. ఆ గేమ్‌లో పరాజయాన్ని చవిచూశాడు. గుకేశ్ డి-4తో గేమ్‌ను ప్రారంభించగా.. డింగ్ ఎన్‌ఎఫ్-6తో గేమ్‌ను మొదలుపెట్టాడు. ప్రపంచ టైటిల్‌కోసం ఇరువురు 14రౌండ్‌లపాటు తలపడనున్నారు. 7.5పాయింట్లు సాధించిన ఆటగాడికి విజయం దక్కనుంది. ఇక మూడోరౌండ్ ముగిసిన అనంతరం ఇరువురు 1.5-1.5పాయింట్లతో సమంగా ఉన్నారు. 2022లో చైనాకు చెందిన డింగ్ లెరెన్ రష్యాకు చెందిన నెపోంనిచ్చిని ఓడించి టైటిల్‌ను చేజిక్కించుకొన్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. పాక్ నుంచి తరలిపోయే అవకాశం..

**వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం**
**ప్రస్తుతం మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారుల ఆందోళనలతో అట్టుడుకుతున్న ఇస్లామాబాద్**
**తాజాగా ఈ నిరసనల కారణంగా శ్రీలంక-ఏ జట్టు పాక్ నుంచి తిరుగుముఖం**
**ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే దేశాలు కూడా పాక్‌కు వెళ్లేందుకు విముఖత**
**దాంతో పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించే అవకాశం అంటూ కథనాలు**




వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న విషయం తెలిసిందే. అయితే, బీసీసీఐ భారత జట్టును ఆ దేశానికి పంపించబోమని తేల్చి చెప్పేసింది. కానీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాత్రం టీమిండియా పాక్‌కు రావాల్సిందేనని పట్టుబడుతోంది. మరోవైపు భారత్ ఐసీసీ వద్ద హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదనను తీసుకువచ్చింది. దాంతో ఐసీసీ కూడా ఇదే విషయాన్ని పీసీబీ వద్ద ప్రతిపాదించింది. కానీ, దీనిపై పాక్ మౌనం వహిస్తోంది. దాంతో ఐసీసీ శుక్రవారం (29న) ఈ విషయమై పీసీబీ, బీసీసీఐలతో వర్చువల్‌గా భేటీ కావాలని నిర్ణయించింది. ఇదిలాఉండగా.. ఇప్పుడు మరో కారణం చేత పాక్ నుంచి పూర్తిగా ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోయే ప్రమాదం ఏర్పడింది. ఆ దేశంలో తాజా రాజకీయ అశాంతి కారణంగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీని పూర్తిగా ఆ దేశం నుంచి తరలించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలని ఆయన పార్టీ మద్దతుదారులు గత కొన్నిరోజులుగా భారీ ఎత్తున నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో ఇస్లామాబాద్‌ను ముట్టడించడంతో పాకిస్థాన్ రాజధాని ప్రస్తుతం లాక్‌డౌన్ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఇటీవల ఐదుగురు సెక్యూరిటీ సిబ్బంది మృతిచెందారు. ప్రస్తుతం ఈ నిరసనల కారణంగా పాక్ అట్టుడుకిపోతోంది. ఈ నేపథ్యంలోనే శ్రీలంక-ఏ జట్టు అర్ధాంతరంగా తమ పర్యటనను ముగించుకుని పాక్ నుంచి వెళ్లిపోయింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను నిర్ణయించే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వర్చువల్ సమావేశానికి ఒక రోజు ముందు ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. దాంతో శ్రీలంక బాటలోనే ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే మరికొన్నిదేశాలు భద్రతాపరమైన ఆందోళనలను వ్యక్తం చేయడంతో ఈవెంట్‌ను పాకిస్థాన్ నుంచి తరలించే అవకాశం కనిపిస్తోంది. ఈ ఒత్తిడిలో ట్రోఫీని పీసీబీ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడానికి అంగీకరించే అవకాశం ఉందని ఐఏఎన్ఎస్ పేర్కొంది.

# ఆంధ్ర గెలుపు

**సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ**



హైదరాబాద్: సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో గోవాతో బుధవారం జరిగిన గ్రూప్-ఇ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గోవా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 154పరుగులు చేయగా%ౌ% ఆ లక్ష్యాన్ని ఆంధ్ర జట్టు 15.4ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఆంధ్ర బౌలర్లు శశికాంత్(2/38), స్టెఫెన్(2/42) రాణించగా.. గోవా బ్యాటర్ సుయాశ్ ప్రభుదేశారు(71నాటౌట్) అర్ధసెంచరీతో మెరిసాడు. ఛేదనలో భాగంగా ఆంధ్ర కెప్టెన్ రికీ బురు(72), శ్రీకర్ భరత్(52) అజేయ అర్ధసెంచరీలతో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రికీ బురుకు లభించగా.. వరుసగా రెండో గెలుపుతో ఆంధ్ర జట్టు 8పాయింట్లతో అగ్రస్థానంలోకి ఎగబాకింది.

హైదరాబాద్‌కు మళ్లీ నిరాశ.. : గ్రూప్-ఎలో హైదరాబాద్ జట్టు వరుసగా మరో ఓటమిని చవిచూసింది. రాజస్థాన్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 24పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ 20ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 187పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో హైదరాబాద్ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 8వికెట్లు కోల్పోయి 167పరుగులే చేసింది. రాజస్తాన్ బ్యాటర్లు కార్తీక్ శర్మ(58) అర్ధసెంచరీకి తోడు దీపక్ హుడా(46) బ్యాటింగ్‌లో రాణించారు. హైదరాబాద్ బౌలర్లు రవితేజ, అంకిత్‌రెడ్డికి రెండేసి వికెట్లు, తిలక్ వర్మకు ఒక వికెట్ దక్కింది. ఇక హైదరాబాద్ బ్యాటర్లు తన్మరు అగర్వాల్(33), త్యాగరాజన్(32నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించగా.. తిలక్ వర్మ నిరాశపరిచాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కార్తీక్ శర్మకు దక్కింది. దీంతో గ్రూప్-ఎలో హైదరాబాద్ జట్టు మూడు మ్యాచ్‌లు ముగిసేసరికి 4పాయింట్లతో 5వ స్థానంలో కొనసాగుతోంది.


# హార్దిక్ పాండ్యా వీరబాదుడు




30 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్లతో 69 పరుగులు బాదిన పాండ్యా సయ్యద్ ముస్తాక్ ఆలీ ట్రోఫీ 2024లో బరోడా టీమ్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. ఇండోర్ స్టేడియంలో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో బరోడా గెలిచింది. 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించి థ్రిల్లింగ్ విక్టరీని నమోదు చేసింది. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా దూకుడు బ్యాటింగ్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. ఆరవ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన పాండ్యా .. ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మొత్తం 30 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఏడు సిక్సర్లతో 69 పరుగులు బాదాడు. హార్దిక్‌తో పాటు భాను పానియా 42 పరుగులతో రాణించాడు. దీంతో బరోడా టీమ్ ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. బౌలర్లలో మెరివాలా మూడు వికెట్లు పడగొట్టగా, మహేశ్ పతియా, వినాంద్ రత్వా తలో వికెట్ తీశారు.

# హర్యానా స్టీలర్ గెలుపు

**ప్రొ కబడ్డీ సీజన్**



నోయిడా: ప్రొ కబడ్డీ సీజన్-11లో భాగంగా బుధవారం జరిగిన పోటీల్లో హర్యానా స్టీలర్స్ మరో విజయాన్ని సొంతం చేసుకుంది. షాహిద్ విజరు సింగ్ పాఠక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పుణేరి పల్టన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్యానా జట్టు 38-28 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. హర్యానా జట్టులో శివమ్(13) రైడ్స్‌లో రాణించగా.. మహ్మద్రేజ్(5), వినరు(4) ట్యాకిల్స్‌లో రాణించారు. హర్యానా జట్టు రైడ్స్‌లో నిరాశపరిచినా.. ట్యాకిల్స్‌లో అద్భుతంగా రాణించింది. ఆ జట్టు రెండుసార్లు పుణేరి జట్టును ఆలౌట్ కూడా చేసింది. పుణేరి జట్టులో పంకజ్ మోహిత్(10), ఆకాశ్ షిండే(9) రైడ్స్‌లో రాణించగా.. మోహిత్, సావంత్ ట్యాకిల్స్‌లో మెరిసాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**